నీటితొట్ల నిర్వహణ కరువు

- సమీపిస్తున్న వేసవికాలం
- పశువులకు తాగునీటి కోసం ప్రతిఏటా ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

చివ్వెంల : చివ్వెంల మండలంలో ఆరేళ్ల క్రితం ఉపాధిహామీ పథకం ద్వారా నిర్మించిన నీటితొట్లు నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాల్లో వాటి చుట్టూ పిచ్చిమొక్కలు మొలవగా, మరికొన్ని గ్రామాల్లో శిథిలావస్థకు చేరాయి. వాటిని పట్టించుకనే నాథుడే కరువయ్యాడు. నిర్మించిన నీటితొట్టిలు ఉపయోగపడుతున్నాయా.. పశువులకు తాగునీరు అందిస్తున్నామా.. లేదా అని అధికారులు పరిశీలించిన దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. అధికారుల అలసత్వం పశువులకు శాపంగా మారింది. చివ్వెంల మండలంలో 31 గ్రామ పంచాయతీలు ఉండగా ఇప్పటివరకు 15 గ్రామాల్లో పశువుల నీటితొట్లను నిర్మించారు. ఒక్కో నీటితొట్టి నిర్మాణానికి రూ.24 వేల నిధులు కేటాయించారు. అయితే అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాధనం వృథా అవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండలంలో ఉన్న నీటి తొట్టిలను శుభ్రపరిచి, మరమ్మతులు చేయించి వేసవిలో పశువులకు తాగునీరు అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు.



పాశ్యానాయక్ తండాలో శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారిన నీటితొట్టి

అందుబాటులోకి తీసుకురావాలి

ప్రభుత్వం పశువుల కోసం నిర్మించిన నీటితొట్టిలను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలి. ఎండాకాలంలో పశువులకు తాగునీటికి ఇబ్బందిగా ఉంటుంది. అధికారులు స్పందించి నీటి తొట్టిలను శుభ్రపరిచి, మరమ్మతులు చేయించి వాటిలో నీరు నింపాలి.

– బానోతు మంగులాల్, మున్యానాయక్‌తండా

పశువుల దాహార్తి తీర్చాలి

పశువుల తాగునీటి కోసం నిర్మించిన నీటి తొట్లు నిర్వహణ సరిగా లేకపోవడంతో పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. కొన్ని చోట్ల శిథిలావస్థకు చేరాయి. వేసవిలో పశువులకు తాగునీరు అందించేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– కొండ వెంకన్న, రైతు, వట్టిఖమ్మంపహాడ్

క్లుప్తంగా

ముఖ్యమంత్రిని కలిసిన ఏపూరి సోమన్న



సీఎంను సన్మానిస్తున్న ఏపూరి సోమన్న

తిరుమలగిరి : కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన ప్రవేశ పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్న గురువారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన ఆమోదించడంపై కృతజ్ఞతలు తెలిపారు.

పీడీఎస్‌యూ ఉపాధ్యక్షుడిగా ఎర్ర అఖిల్‌కుమార్

భానుపురి : ఫిబ్రవరి 4, 5 తేదీలలో భద్రాచలంలో జరిగిన పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో ఎర్ర అఖిల్ కుమార్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అఖిల్ కుమార్ మాట్లాడుతూ పీడీఎస్‌యూ సమరశీల పోరాటాలలో ముందుంటూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక



రవీందర్

అర్వపల్లి : ఎమ్మార్పీఎస్ జాజిరెడ్డిగూడెం మండల అడహక్ కమిటీని గురువారం అర్వపల్లిలో ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా కుంకుడుపాల రవీందర్, కోకన్వీనర్‌లుగా మచ్చ నర్సయ్య, దాసరి భిక్షం, జీడి వెంకన్న ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు, జిల్లా కార్యదర్శి, మండల ఇన్‌చార్జ్ పాల్వాయి పరశురాములు, శైలేందర్, విష్ణు, సంతోష్, సంజీవ, లింగయ్య, పరమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీయూ డైరీ అందజేత



ఎంఈఓ బోయిని లింగయ్యకు టీపీటీయూ డైరీని అందజేస్తున్న శ్రీనివాస్‌నాయుడు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని మానవవనరుల కేంద్రంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ (టీపీటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కడపర్తి శ్రీనివాస్ నాయుడు గురువారం సంఘం 2025 డైరీని ఎంఈఓ బోయిని లింగయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పల్స వెంకన్న పాల్గొన్నారు.

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

మద్దిరాల : పిల్లలలో సాధారణంగా వచ్చే నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని మండల వైద్యాధికారి అమూల్య అన్నారు. ఈ నెల 10న నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఉపాధ్యాయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ రవికుమార్, సీహెచ్ఓ ఎల్.చరణ్, హెచ్ఎస్ శ్రీలక్ష్మి, సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

తుంగతుర్తి : మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సుధగాని రాజయ్య, చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ దంపతులు గురువారం సుధగాని కనకయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు రూ.20వేల విలువగల నోట్‌పుస్తకాలు, పలకలను ఎంఈఓ బోయిని లింగయ్య చేతుల మీదుగా ప్రదానం చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మేడబోయిన శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, బండారు భవాని, నవీన, అనిల్‌కుమార్, విక్రం, అంజనేయులు, రమాదేవి, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంఈఓ, దాతలు

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి



నాగారంలో బహుమతులు ప్రదానం చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నాగారం : గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సూచించారు. ఇటీవల తన తల్లి గుంటకండ్ల సావిత్రమ్మ జ్ఞాపకార్థం ఎస్–ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, చెస్, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేసి మాట్లాడారు. నేటి యువత క్రీడలకు అధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయన్నారు. యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఎస్–ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూరం మణివెంకన్న, మాజీ వైస్ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్యగౌడ్, కూరం వెంకన్న, చిప్పలపల్లి చిరంజీవి, కూరం వెంకన్న, చిప్పపల్లి సోమయ్య, దోమల బాలమల్లు, కన్నెబోయిన మల్లేష్, కన్నెబోయిన కుమార్, చిల్లర చంద్రమౌళి, కన్నెబోయిన భద్రయ్య, దేవరకొండ మురళి, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బీజేపీ

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సానబోయిన ఉపేందర్



మాట్లాడుతున్న సానబోయిన ఉపేందర్

ఆత్మకూర్(ఎస్) : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ యువతను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మతోన్మాదాన్ని పెంచిపోషిస్తోందని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సానబోయిన ఉపేందర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో నిర్వహించిన డీవైఎఫ్ఐ మండల మహాసభలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం యువతకు, నిరుద్యోగులకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిత్యం ఏదో ఒక ప్రాంతంలో మతం, కులం అని రెచ్చగొడుతూ కాలయాపన చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యువత, నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. అనంతరం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా జుజ్జూరి సతీష్, షేక్ అఖిల్ పాషా, ఉపాధ్యక్షుడిగా అవిరె సాయి కుమార్, సహాయ కార్యదర్శిగా నవిల లింగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకుడు అవిరె అప్పయ్య, నాయకులు నూకల గిరిప్రసాద్ రెడ్డి, ఎరుకల నాగరాజు, సాయి, లింగయ్య, రవి, మహేష్, భిక్షం పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



నాగారంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

నాగారం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు ధన్యవాదాలు తెలుపుతూ నాగారం మండల కేంద్రంలోని నాగారం ఎక్స్‌రోడ్డులో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్, బీజేపీ మండల అధ్యక్షుడు కుంభం కరుణాకర్ మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గా ల అభివృద్ధే ధ్యేయంగా బీజేపీ పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎల్లాచారి, నర్సింగ్ వెంకన్న, సోమేశ్, కన్నెబోయిన అంజయ్య, కొమిరెల్లి, నీలం లింగయ్య, నోముల యాకు, చింటూ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో తరలిరావాలి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉత్సవ కమిటీ ఛైర్మన్, నిర్వాహకులు

అర్వపల్లి: అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 8 నుంచి 25 వరకు జరగనున్నాయని, భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి కోరారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. ఈసారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతిరోజు ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణ, క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, ధర్మకర్తలు దిర్శనపు కృష్ణమూర్తి, రాగి అనిల్‌కుమార్, మాజీ ఛైర్మన్ బైరబోయిన సైదులు, బైరబోయిన మహారాజు, రామలింగయ్య, మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి, కనుకు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, గుడిపల్లి వెంకట్‌రెడ్డి, నగేష్, కొప్పోజు వెంకన్న, దాసరి శ్రీనివాస్, కుంకుడుపాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ ఉత్సవ కమిటీ ఏర్పాటు

శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో దేవాదాయశాఖ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసింది. ఉత్సవ కమిటీ ఛైర్మన్‌గా తిమ్మాపురం గ్రామానికి చెందిన ఇందుర్తి వెంకట్‌రెడ్డి, ధర్మకర్తలుగా రాగి అనిల్‌కుమార్, దిర్శనపు కృష్ణమూర్తి, బి. ప్రవీణ్‌కుమార్, పాశం రేఖశ్రీధర్, ఏర్పుల వెంకన్న, దండ వెంకట్‌రెడ్డి, నిమ్మల కుమార్ నియమితులయ్యారు.

కొబ్బరికాయల విక్రయానికి వేలం

ఈ నెల 8 నుంచి 25 వరకు బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో కొబ్బరికాయల దుకాణం నిర్వహణకు గురువారం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయంలో వేలంపాట నిర్వహించారు. అర్వపల్లికి చెందిన మీలా వెంకటేశ్వర్లు రూ.46,500 పాటపాడి దుకాణం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, పాటదారులు, భక్తులు పాల్గొన్నారు.

రోగులకు ఉచితంగా మందులు

అర్వపల్లి : క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా ఆరు నెలలపాటు మందులను అందజేస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ చెప్పారు. జాజిరెడ్డిగూడెం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో గురువారం 100 రోజుల నిక్షయ శిబిర్ వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ లక్షణాలు, సంక్రమించు విధానం, నివారణ చర్యలపై రోగులకు వివరించారు. అనంతరం ఎక్స్‌రేతో వైద్యపరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లలిత, టీబీ నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ్య, ఎస్‌టీఎస్ కిరణ్, డీఆర్‌టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్, ఎక్స్‌రే టెక్నీషియన్ మాధవరెడ్డి, ఎస్‌టీఎల్ఎస్ వెంకట్, ఎంఎల్‌హెచ్‌పీలు వాణి, వస్రిత, హెల్త్ అసిస్టెంట్‌లు సైదమ్మ, శకుంతల, ఆశా కార్యకర్తలు, సైదమ్మ, నాగమ్మ, వసంత, పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

నూతనకల్ : గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం నూతనకల్ మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడు నెల్లుట్ల మహేష్, మారగాని వెంకటాచలం, వీరమళ్ల శ్రీను, బండపల్లి చందు, జూలూరి కేశవచారి, బండపల్లి మహేష్, సమ్మెటి మహేష్, బండపల్లి జలేందర్, ఉపేందర్, సతీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బెల్లం, పటిక పట్టివేత.. ఇద్దరిపై కేసు నమోదు

తుంగతుర్తి : అక్రమంగా తరలిస్తున్న బెల్లం, పటికను పట్టుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రాకేష్ తెలిపారు. పట్టుబడిన బెల్లం, పటికను గురువారం మండల కేంద్రంలోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల ఎదుట ప్రవేశపెట్టి మాట్లాడారు. ఎక్సైజ్ ఫోన్‌పోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. తిరుమలగిరి మండలం వెలిశాల ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా తుంగతుర్తి మండలం కర్లాలకుంట తండాకు చెందిన గుగులోతు యాకన్న, డ్రైవర్ నూనావత్ సాహు, నవీన్‌లు బెలేరో వాహనంలో 12 క్వింటాల నల్లబెల్లం, 3.5క్వింటాల పటికను తరలిస్తూ పట్టుబడినట్లు తెలిపారు. వాహనం, బెల్లం స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఆయనతోపాటు ఎక్సైజ్ ఎస్ఐ గోపాల్, ఆలీ, ఆయూబ్, బ్రహ్మం, ప్రశాంత్, మణిహార్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం



నాగారంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అర్వపల్లి : ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదానికి సీఎం రేవంత్‌రెడ్డి చేసిన కృషి హర్షణీయమని తెలంగాణ స్టూడెంట్‌యూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రింగు రాంబాబు అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెంలో తెలంగాణ స్టూడెంట్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, తెలంగాణ విద్యార్థి నిర్మాణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ నరేష్, మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నాగారం : ఎస్సీ వర్గీకరణ తీర్మానం, బీసీల కులగణన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు గురువారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును దేశంలో మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్ కె.వలీ, నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, నాతి వీరమల్లు, జాజుల వీరయ్య, పానుగంటి నరసింహారెడ్డి, బయ్యం వెంకన్న, పంది శ్రీను, మంగదుడ్ల దశరథ, వల్లలా భాను, గైగుళ్ల లింగయ్య, నాతి వెంకన్న, మల్లేష్, జక్కలి నరేష్, షేక్ అక్బర్‌పాషా, నాతి శ్రీనివాస్, బొట్టు సురేష్, వంగూరి నరేష్, లింగమల్లు, జె.సతీష్, పరశురాములు పాల్గొన్నారు.

మాదిగ కళామండలికి డప్పుల బహూకరణ



డప్పులను బహూకరిస్తున్న దాత రామ్మూర్తి

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామ మాదిగ కళాకారులకు గురువారం గ్రామ కాంగ్రెస్ నాయకుడు మంచాల రామ్మూర్తి–లలిత దంపతులు తన తండ్రి మంచాల భగవంత్ జ్ఞాపకార్థం సుమారు రూ.50వేలు విలువ చేసే 50 డప్పులు, టీషర్టులను బహూకరించారు. ఈ సందర్భంగా కళామండలి ఆధ్వర్యంలో దాతను సన్మానించారు. అనంతరం మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులుమాదిగ, జిల్లా కోకన్వీనర్ మచ్చ నర్సయ్య, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్ర అనుదీప్, జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు శైలేందర్, దిర్శనపు యాదయ్య, లింగంపల్లి విజయ్, కొంగర సైదులు, రాణి, చిప్పలపల్లి మల్లేష్, మండల అధ్యక్షుడు సంపత్ విష్ణు, ఓగోటి లింగయ్య, సంజీవ, మచ్చ కృష్ణ, మహేష్, వెంకన్న, నాగార్జున, భిక్షం, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా అభినయించి పలువురి అభినందనలు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెన్న ఊర్మిళ, ఉపాధ్యాయులు పి.వనజ, ఆర్.రజన్, జి.రమేష్, ఎస్.చౌదర్ రెడ్డి, జి.సురేందర్ పాల్గొన్నారు.

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కేవీపీఎస్ నాయకులు

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన దళిత యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటిని కుల దురహంకార హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించడం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. మాల బంటి కుటుంబాన్ని పరామర్శించడానికి గురువారం సూర్యాపేటలోని వారి ఇంటికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యకు కేవీపీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కులం పేరుతో హత్యకు గురైన బంటి కుటుంబాన్ని నేటి వరకు కలెక్టర్, ఎస్పీలు పరామర్శించకపోవడం సరైంది కాదన్నారు. బంటి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ అన్ని దళిత సామాజిక సంఘాలను కలుపుకొని ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హస్సేన్, నాగేశ్వరరావు, వీర్జాల వేణు, కట్టా సైదులు, యాదగిరి, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ నిరసన



భానుపురి : నిరసన తెలుపుతున్న నాయకులు



పెన్‌పహాడ్ : మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

భానుపురి : కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లజెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి పేర్ల నాగయ్య మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ సంపన్న వర్గాలకు, కార్పొరేట్లకు అనుకూలంగా.. సామాన్యులకు గుదిబండగా మారిందని అన్నారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు చంద్రకళ, సహాయ కార్యదర్శి సంతోషి, టీయూసీఐ జిల్లా నాయకులు సయ్యద్ వీరబాబు, పీఓడబ్ల్యూ నాయకులు పద్మ, అరుణ, రేణుక, శ్రీదేవి, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్ : కేంద్రం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా ఈ నెల 10న సూర్యాపేటలోని ఇందిరా పార్క్ దగ్గర నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మికులను వ్యతిరేకమైనదిగా ఉందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను విమర్శించారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి పథకాలు అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఐతబోయిన సత్యం, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, సీపీఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, రణపంగ కృష్ణ, మడ్డి అంజిబాబు, నెమ్మాది అడివయ్య, ఇరుగు రమేష్, ధనియాకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట రెండో ఏఎన్ఎంల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రెండో ఏఎన్ఎంలు

భానుపురి : 18 ఏళ్లుగా రెండో ఏఎన్ఎంలుగా సేవలందిస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. గురువారం తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండో ఏఎన్ఎంలు కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహించారు. డీఎంహెచ్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడారు. రెండో ఏఎన్ఎంలు అనేక సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రెండో ఏఎన్ఎం నాయకురాలు టి.గోపమ్మ, పి.పద్మావతి, బి.రాధ కుమారి, ఎం.నరసమ్మ, యం.జయసుధ, సల్వాది నిర్మల, కే.లక్ష్మి, కే.వెంకటరమణ, వై.ఉమారాణి, ఏ.పద్మ పాల్గొన్నారు.

కేన్సర్ నివారణకు కృషి చేయాలి



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ

నూతనకల్ : కేన్సర్ నివారణకు ఆరోగ్య సిబ్బంది పూర్తిస్థాయిలో కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అక్షితారెడ్డి, సీహెచ్ఓ శరణ్, వీరయ్య, సాంబశివరావు, తారమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నడిగూడెం : ధ్యానం చేయడంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ధ్యాన నిపుణుడు బజ్జూరి అప్పిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో ధ్యానంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోజురోజుకు పని ఒత్తిడితో అనేక మంది జబ్బుల పాలవుతున్నారని అన్నారు. కాబట్టి ప్రతి రోజు కొంత సమయం కేటాయించి, ప్రతి ఒక్కరూ ధ్యానం శ్వాస మీద ధ్యాస పెడితే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటరత్నం పాల్గొన్నారు.

చేనేత రంగాన్ని ఆదరిద్దాం

కోదాడరూరల్ : సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబింపజేసే చేనేత రంగాన్ని ఆదరిద్దామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం పట్టణ పరిధి హుజూర్‌నగర్‌రోడ్‌లోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసి చేనేత హస్తకళ ప్రదర్శన, అమ్మకాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తక్కువ ధరకు నాణ్యమైన వస్తువులను విక్రయిస్తున్న చేనేత వస్తువులపై ప్రజలు మక్కువ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్‌చౌదరి, వినోద్‌కుమార్, వంగవీటి గురుమూర్తి, పబ్బా గీత, జగిని ప్రసాద్, గరిణే శ్రీనివాసరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

సోలార్‌ప్లాంట్‌కు స్థల పరిశీలన

చిలుకూరు : మండలంలోని పాలెఅన్నారం గ్రామపరిధిలోని 133 సర్వే నంబర్‌లో సోలార్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన ప్రభుత్వ స్థలాన్ని గురువారం రెవెన్యూ, డీఆర్‌డీఏ, సోలార్ ప్లాంట్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సోలార్ ప్లాంట్ నిర్మాణానికి 4ఎకరాలు కేటాయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధృవ కుమార్, ఏపీడీ సురేష్, ఏపీఎం నర్సయ్య, ఆర్ఐ మంత్రిప్రగడ సీతారామచందర్‌రావు, సీసీ స్వరూప, సోలార్‌ప్లాంట్ అధికారులు పాల్గొన్నారు.